# స్వచ్ఛంద సంస్థలకు నక్సల్స్ హెచ్చరిక

రాజవొమ్మంగి, జులై 16 (న్యూస్‌టుడే): ఏజెన్సీలో స్వచ్ఛంద సంస్థలకు చెందినవారు తమ వైఖరి మార్చుకోనట్లయితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని పీపుల్స్‌వార్ గ్రూపు ఎల్లవరం దళం కమాండరు శ్రీ వడ్కాపూర్ చంద్రమౌళి అలియాస్ దేవన్న హెచ్చరించారు. ఒక ప్రజాకోర్టులో ఇటీవల ఆయన విలేఖరులతో ముచ్చటించారు. స్వచ్ఛంద సంస్థల పేరుతో వారు గిరిజనులను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఏజెన్సీలో ఉన్న శక్తి లయ, స్పందన సంస్థలు పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం మినహా గిరిజనులకు చేస్తున్న మేలు శూన్యమని ఆయన పేర్కొన్నారు. శక్తి సంస్థ డైరెక్టరు 'నలుపు' అనే పత్రికలో గిరిజన స్త్రీల గురించి అసభ్యంగా రాశారని దీనినిబట్టి వారిపట్ల ఆయనకు ఉన్న అభిప్రాయం వెల్లడవుతుందన్నారు. స్పందన సంస్థకు చెందిన వ్యక్తికూడా గిరిజన మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసిందన్నారు.

మంగళవారం 17 జులై 1990

